# FORUM FOR GOOD GOVERNANCE

**REGISTRATION NO. 653/2009**

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist

L. No. FGG/CM/REP/ 150 /2024

హైదరాబాదు
21-12-2024

గౌ// ముఖ్యమంత్రి గారు
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా !

**విషయం :** గ్రామ పంచాయితీలు - దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించుట - గురించి

-: $ :-

రాష్ట్రంలోని చాలా గ్రామ పంచాయితీలలో బిల్లుల చెల్లింపులు గత రెండు సంవత్సరముల నుంచి పెండింగులో ఉన్నాయి. సర్పంచులు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల ఆవుతాయనే ఆశతో అధికారులు ఆదేశించిన విధంగా గ్రామ అభివృద్ధి పనులు చేసినారు. వీరిలో చాలామంది చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేసేవారే, అధిక వడ్డీతో అప్పులు తెచ్చి పనిచేసినారు. గత రెండు సంవత్సరాలుగా వడ్డీ భారం పెరిగిపోతుంది.

బహుశా వచ్చే 3,4 నెలలలో గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరుగవచ్చు. అట్టి పరిస్థితులలో మాజీ సర్పంచులు చేసిన పనులకు పెండింగు బిల్లులు చెల్లించిన బాగుంటుంది. ఇలాగే బిల్లులు పెండింగులో ఉన్నా ముందు ముందు గ్రామస్థాయిలో పనులు జరుగుట కష్టము.

ప్రభుత్వమన్నది ఒక కంటిన్యూయస్ వ్యవస్థ. పార్టీలు మారవచ్చు. వ్యక్తులు మారవచ్చు గాని ప్రభుత్వం ఒక నిరంతర ప్రక్రియ. విజ్ఞులైన మీకు ఈ విషయం తెలియనిది కాదు.

Contd......2

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: 040-23230334, E-mail: ffggapindia@gmail.com, Website: www.fggindia.org

గత ప్రభుత్వం నిధులు లేకుండా బలవంతంగా సర్పంచులతో పనులు చేయించడం తప్పే కాని దానికి సర్పంచులను బాధ్యులను చేయడం సబబు కాదు. ఈ మధ్యనే ప్రభుత్వం ప్లానింగ్ విభాగము G.O. Rt. No. 299, dated 25-11-2024 ద్వార నియోజక వర్గ అభివృద్ధి పేరిట ప్రతి శాసనసభ్యునకు 10 కోట్ల రూపాయిల చొప్పున మొత్తం **1190** కోట్ల రూపాయిలు మంజూరు చేసినారు. సర్పంచులకు వచ్చేసరికి చేసిన పనులకు కూడ నిధులు విడుదల కావడం లేదు. ఇది చాలా భాదాకరమైన విషయం.

ఈ విషయాలన్నీ పరిశీలించి త్వరలోనే గ్రామ పంచాయితీలలో పెండింగు బిల్లులు చెల్లించుటకు తగిన నిధులు విడుదల చేయాలని గౌ// ముఖ్యమంత్రి గారిని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరుతుంది.

భవదీయుడు

యం. పద్మనాభరెడ్డి

**యం. పద్మనాభరెడ్డి**
అధ్యక్షులు
ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

ఈనాడు
epaper.eenadu.net

# గ్రామ పంచాయతీల్లో పెండింగు బిల్లులు చెల్లించాలి

- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని చాలా గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి శనివారం డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి పేరిట ప్రతి ఎమ్మెల్యేకు రూ.10 కోట్ల చొప్పున మొత్తం రూ.1,190 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, మాజీ సర్పంచులు చేసిన పనులకు మాత్రం నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వం నిధులు లేకుండా బలవంతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించిందని ఆరోపించారు. దీంతో సర్పంచులపై రెండేళ్లుగా వడ్డీల భారం పెరిగిపోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సన్నాహాలు చేస్తోందని, అంతకంటే ముందే పెండింగు బిల్లులు చెల్లించాలని కోరారు.

Date : 22/12/2024 EditionName : GREATER HYDERABAD PageNo :

సాక్షి

# పంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించండి

## సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని చాలా గ్రామ పంచాయతీల్లో కాంట్రాక్టు పనులు పూర్తి చేసి.. బిల్లులు రాక ఎంతోమంది ఎదురు చూస్తున్నారని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ రాసింది. దాదాపు రెండేళ్లుగా బిల్లులు చెల్లించపోవడంతో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఈ పనులు చేసిన వారంతా.. చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేసేవారేనని స్పష్టం చేశారు. బిల్లులు రాక, వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో.. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే వారికి ఊరట ఇచ్చినట్లవుతుందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి సూచించారు. పంచాయతీల్లో నిధులు లేకున్నా బలవంతంగా సర్పంచ్‌లతో పనులు చేయించడం గత ప్రభుత్వ తప్పిదమే అయినా.. దానికి సర్పంచ్‌లను బాధ్యులను చేయడం సబబు కాదని అభిప్రాయపడ్డారు.

22/12/2024 | Hyderabad (Hyderabad) | Page : 17
Source : https://epaper.sakshi.com/

వార్త

22 Dec 2024 - Page 6

# పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్‌గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో రెండేళ్లుగా వున్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవ ర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. బిఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌ల చేత పనులు చేయించడం తప్పిదమని, అయితే ప్రభుత్వ ఆదేశాలు కాదనలేక వారు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి అభివృద్ధి పనులు చేశారని, అయితే దీనికి సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని, దీనివల్ల అనేకమంది సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని, కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతీ ఎంఎల్ఎకు అభివృద్ధి పనుల కింద పది కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని, ఇదేవిధంగా సర్పంచులకు రావాల్సిన బకాయిలు కూడా విడు దల చేయాలని ఆయన కోరారు. మరో మూడు లేదా నాలుగు నెలల్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగే వీలుందని, ఈ తరుణంలో పాత బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అనేది ఒక నిరంతర కొనసాగింపు వ్యవస్థగా ఆయన వెల్లడించారు. వంచాయతీలకు సర్కారు బకాయిపడ్డ నిధులను వెంటనే విడుదల చేయడం వల్ల అక్కడ అభివృద్ధి పనులు వేగం పుం జుకునే వీలుందని పద్మనాభరెడ్డి తెలిపారు.